నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
మంగళవారం 02 సెప్టెంబర్ 2025
పేజీలు - 08





కడపలో....

# మంత్రి నారా లోకేష్

## జిల్లా టీడీపీ నేతలతో ప్రత్యేక భేటీ

## తాజా రాజకీయ పరిస్థితులపై ఆరా..

## నేడు స్మార్ట్ కిచన్, డిగ్రీ కాలేజ్ ప్రారంభం

## కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌లో పర్యటన



**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి కడప చేరుకోనున్నారు. ఆయన రాత్రి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గానా కమలాపురం నియోజక వర్గంలోని చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటిపల్లి గ్రామానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌కు జిల్లా టీడీపీ నేతలు ఘణస్వాగతం పలికారు. సెప్టెంబర్ 2న మంగళవారం పలు అభివృద్ధికార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో ఆయన ..మిగతా 2వపేజీలో

పులివెందులకు చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి

# వైఎస్ జగన్మోహన్ రెడ్డి

















## రూ. 46,500లు పలికిన లంబోదరని లడ్డు వేలం పాట



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల లోని శ్రీరామ హాల్ దగ్గర బాలాజీ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం దగ్గర లడ్డు వేలం పాట 46,500కు గురు రాఘవేంద్ర షరీఫ్ ఇరువురు అన్నదమ్ములు దక్కించు కున్నారు. గత సంవత్సరం రూ.18,000 లు మాత్రమే జరిగింది ఈ సంవత్సరం అధిక మొత్తంలో రూ.46వేల 500కు లడ్డు వేలంపాట జరిగినందుకు కమిటీ సభ్యు లు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం లడ్డు పాడిన వారి ఇంటి దగ్గరికి మేళతారాలతో స్వామివారి లడ్డును ఊరేగింపు దిశగా తీసుకెళ్లి వారి ఇం టికి చేర్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చింతకుంట బాబు బ్యా టరీ ప్రసాద్ అబ్దుల్‌కుదూస్ అంజిత్ షబ్బీర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్.సి.యం ఎయిడెడ్ పోస్టుల అక్రమాల పై విచారణ జరిపించాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** గత సం వత్సరం ఆర్‌సిఎం ఎయి డెడ్ పోస్టుల వ్యవహారంలో జరిగిన అక్రమాల పై బాధ్యులైన విద్యా శాఖ అధి కారులు, యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల ని సోమవారం ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదికలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, పిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి కే. సుబ్బరాయు డు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్‌లు జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గత విద్యా సంవత్సరంలో ఆర్.సి.యం రోమన్ క్యాథలిక్ మిషనరీ సంస్థ వారు భర్తీ చేసిన ఎయిడెడ్ పోస్టులలో అక్రమాలు జరిగాయని, ప్రధానంగా రోస్టర్ విధానం పాటించకుండా విద్యాశాఖ అధికారులు యాజమాన్యం కలిసి పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా వ్యతిరేకంగా ఉపాధ్యాయ ఎయిడెడ్ పోస్టులు భర్తీ జరిగాయని వారు ఆరో పించారు. ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారు ఒక ప్రదేశంలో పనిచేయ వలసి ఉన్నప్పటికీ నిబంధనలకు వ్యతిరేకంగా మరొక ప్రదే శంలో పని చేస్తూ వారి యొక్క జీతాలు డ్రా చేయడం చట్ట విరుద్ధమని వారు వాపో యారు. ఎయిడెడ్ పోస్టుల ప్రక్రియలో ప్రస్తుత పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ అప్పటి డీఈవోలు అనురాధ, మీనాక్షి, డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి మరియు 8 మంది ఎంఈఓల పాత్ర ఉందని వీరందరి పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి విచారణ జరిపి చట్టపరమైన చర్య లు తీసుకోవాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు.

## ఆనందోత్సవాల మధ్య వినాయక స్వామి నిమజ్జనం



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** వినాయక చవితి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప ఆధ్వర్యంలో జరిగిన వినా యక స్వామి నిమజ్జన కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరిగింది. స్థానిక పాత బస్టాండ్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఆనందో త్సవాల మధ్య వినాయక నిమజ్జన కార్యక్రమం సాగింది. విశేష సంఖ్య లో భక్తాదులు, పలువురు ప్రముఖులు, సామాన్య ప్రజలు, తదితరులు పాల్గొనడంతో కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరిగింది.

## వినాయకుడి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

### తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరం 9వ డివిజన్ గంగమ్మ దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాల 6వ రోజు విగ్నేశ్వర హోమం కార్యక్రమాలు పూజా కార్యక్ర మాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలు గుదేశం పార్టీ నాయకుడు మలిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాల తో అష్టైశ్వర్యాలతో అందరూ క్షేమంగా ఉండాలని వినాయకుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండా లని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు ఎం.వి కృష్ణారెడ్డి, సుబ్బరాయుడు చిన్న, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# కడప చేరుకున్న మంత్రి నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొంటారు. చింతకొమ్మదిన్నె మండలం జమాల్‌పల్లి గ్రామం నందు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. అనంతరం పెండ్లిమర్రిలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌లో ఎగ్జిక్యూటివ్ సెంటర్, టెక్నోడోమ్ టీవీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్, టెక్సానా యూనిట్‌ను ప్రారంభిస్తారు. అనం తరం కమలాపురం నియోజక వర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలతో సీకే దీన్ని మండలంలో బుగ్గలేటిపల్లి గ్రామ సమీపంలోని భారత్ కాలేజీ ప్రాంగణంలో ప్రత్యేకంగా సమావేశం అవుతారని అధికారిక సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా అధికార యంత్రాంగం గత వారం రోజులుగా ప్రత్యేకంగా శ్రమించి సెంట్రల్ స్మార్ట్ కిచెన్‌ను ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాగా, అధికారిక షెడ్యూల్ ప్రకారం.. సెప్టెంబర్ 1న సోమవారం సాయంత్రం 6:30 గంటలకు విమానంలో బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుండి బయలుదేరి 7:30 గంటలకు కడప ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. అక్కడి నుంచి 7:45 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 8-15 గంటలకు చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటి పల్లి గ్రామానికి చేరుకొని అక్కడే రాత్రి బస చేస్తారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయ పరిస్థితులపై ఆపార్టీ కీలక నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సెప్టెంబర్ 2న మంగళవారం ఉదయం 9:50 గంటలకు బుగ్గలేటిపల్లి విలేజ్ నుండి బయలుదేరి 10 గంటలకు సీకే దిన్నె మండలంలోని జమాలపల్లి విలేజ్ చేరుకుంటారు. అక్కడ 10 నుండి 10:45 గంటల వరకు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 10:45 కు జమాలపల్లి గ్రామం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 11:15 కు పెండ్లిమర్రి విలేజ్ చేరుకొని 11:15 నుండి 12 గంటల వరకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 12 గంటలకు పెండ్లి మర్రి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 12:25 కు కొప్పర్తి కి చేరుకుం టారు. మధ్యాహ్నం 12:25 నుండి 1:10 గంటల వరకు కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌లో ఎగ్జిక్యూటివ్ సెంటర్, టెక్నోడోమ్ టీవీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్, టెక్సానా యూనిట్‌ను ప్రారంభిస్తారు. అనంతరం 1:10 గంటలకు కొప్పర్తి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 1:30 గంటలకు బుగ్గలేటిపల్లి విలేజ్ చేరుకొని 2:00 గంటల నుండి 5:00 గంటల వరకు పార్టీ క్యాడర్ మీటింగ్ లో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు బుగ్గలేటి పల్లి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 6 గంటలకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకొని 6:10 గంటలకు విజయవాడ బయలుదేరి వెళ్ళనున్నారు.

**జిల్లాకు చేరుకున్న ఇంఛార్జి మంత్రి సవిత..**

మంత్రి నారా లోకేష్ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత సోమవారం రాత్రికే కడపకు చేరుకున్నారు. స్థానిక నేతలతో, అధికారులతో సమావేశమై లోకేష్ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. రాత్రికి ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో బసచేశారు. నేడు మంత్రి నారా లోకేష్ వెంట పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో సోమవారం నిర సన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మస్తాన్ జేఏసీ కన్వీనర్ నాగార్జున మాట్లాడుతూ ప్రస్తుతం సిపిఎస్ విధా నం వల్ల రిటైర్డ్ అయిన తర్వాత ఉద్యోగులు నష్టపోతారని దీని స్థానంలో పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు భాజీ పఠాన్ రాష్ట్ర వ్యాప్త పిలుపు లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు భవిష్యత్తులో పాత పింఛ న్ విధానాన్ని పునరు ద్ధరించకపోతే నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామని తెలి పారు కార్యక్రమంలో హర్షవర్ధన్, కరీం, ఓంకార్ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పులివెందులలో మైత్రి లేఅవుట్‌లో వైభవంగా శ్రీ గణేశ నవరాత్రులు





**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని మైత్రి లేఅవుట్ నందు శ్రీ గణేశ నవరాత్రులు తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం భక్తులచే శ్రీ పంచాంగ పండి తులు రామ్ కుమార్ శర్మచే అక్కడున్న భక్తులతో లక్ష కుంకుమా ర్చన, లక్ష బిల్వార్చన, లక్ష దుర్వాసన, లక్ష భీష్మర్చన హరిద్వార్చన నిర్వహించారు. అలాగే ఏకవిం శతి మహా గుండాలలో అగ్ని ప్రతిష్ట నిర్మించి శ్రీ గణేశ శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ అభీష్ట గణపతి హోమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. అలాగే ప్రతిరోజు భక్తులకు ప్రరోశం భక్తులకు అల్పాహారం మరియు ఉదయం సాయంత్రం వేళలలో పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భక్తాలు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శనం చేసుకున్నట్టు భక్తులు తెలిపారు. పండితులు శ్రీ పంచాంగం రామ్ కుమార్ శర్మ గారిచే శ్రీ గణపతి వైభవం దుర్వార్చన బిల్వార్చన విశిష్టత పర్వశం నిర్వహించినట్టు ఆయన తెలిపారు.

## విద్యుత్ ఘాతనికి బర్రె మృతి



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం ఎగువ తంబళ్లపల్లె గ్రామంలో విద్యుత్ ఘాతానికి బర్రె మృతి చెందింది. పొలం వద్ద ట్రాన్స్ఫారం కిందకు ఉండడంతో అదే గ్రామానికి చెందిన కల్లట్లు నడిపి చెంచిరెడ్డి కి చెందిన బర్రె మృతి చెందిందని ఆయన వాపోయారు. ఈ బర్రె సుమారు రూ. 1,25,000 విలువ చేస్తుం దని ఆయన అన్నారు. బర్రెలు నమ్ముకుని జీవిస్తున్న రైతు కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని బాధితులు కోరారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ట్రాన్స్ఫారం కిందకు ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆనందోత్సవాల మధ్య వినాయక స్వామి నిమజ్జనం



**ముద్దనూరు మేజర్‌న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప ఆధ్వర్యంలో జరిగిన వినాయక స్వామి నిమజ్జన కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరిగింది. స్థానిక పాత బస్టాండ్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఆనందోత్సవాల మధ్య వినాయక నిమజ్జన కార్యక్రమం సాగింది. విశేష సంఖ్యలో భక్తాదులు, పలువురు ప్రముఖులు, సామాన్య ప్రజలు, తదితరులు పాల్గొనడంతో కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరిగింది.

# ఎల్ఐసి బీమా వారోత్సవాలు ప్రారంభం

### దేశంలో బీమా రంగంలో ఎల్ఐసినే నెంబర్ 1
### గిన్నిస్ రికార్డు సాధించిన ఘనత ఎల్ఐసి
### ఎల్ఐసి కడప డివిజన్ ఎస్.డి.ఎం జీకే ఆర్ వి రవికుమార్




**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** బీమా రక్షణ, సంపద వృద్ధి, చిన్న పిల్లల చదువు, పెళ్లి భవిష్యత్ అవసరాలు, పెన్షన్ ఇలా వ్యక్తుల, కుటుంబాల అవసరాలకు తగ్గట్టు 33 రకాల పాలసీలను ఎల్ఐసి అందిస్తున్నదని కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె.ఆర్.వి. రవికుమార్ అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ సభాభవనంలో ఆయన బీమా వారోత్సవాలు ప్రారంభిస్తూ మాట్లాడారు. బీమా మార్కెట్ లో 65.81% వాటాతో ఎల్ఐసి నంబర్ 1 స్థానంలో ఉందని అన్నారు. 99.98% డెత్ క్లెయిమ్ లు చెల్లిస్తూ ప్రపంచంలోనే నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. 2025 జనవరి 20న ఒకే రోజు 24 గంటలలో అత్యధికంగా 5,88,107 పాలసీలు సేకరించి గిన్నిస్ ప్రపంచ రికార్డు సృష్టించిందని అన్నారు. మార్కెటింగ్ మేనేజర్ పి. శ్యామ్ సుందర్ రావు మాట్లాడుతూ కడప డివిజన్ నవజీవన్ పాలసీ అమ్మకాల్లో జోన్ లో నంబర్ 1 స్థానంలో, అమృత బాల్ పాలసీ అమ్మకాల్లో దేశంలో నెంబర్ 1 స్థానంలో స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ బీమా వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఇతర మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, లక్ష్మీకాంతమ్మ, యూనియన్ల ప్రతినిధులు రఘునాథ రెడ్డి, కిరణ్, వీరయ్య, వెంకట కృష్ణ, రామాంజనేయులు, రఫీఖ్ ఖాన్, అధికారులు హరీంద్ర, రమేష్, బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ అధికారులు శ్యామ్ సుందర్ రావు, సుబ్బరాయుడు శ్రీనివాసకుమార్‌లను ఎస్‌డిఎం రవికుమార్ శాలువా తో సన్మానించారు.

# సదరం రీవెరిఫికేషన్ సర్టిఫికేట్‌లను ప్రొద్దుటూరులోనూ అందించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** సదరం రీవెరిఫికేషన్ సర్టిఫికేట్‌లను ప్రొద్దుటూరు లోనూ రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న తరహాలోనే అందించాలని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ తెలిపారు. సోమవారం ఆయన ఈ విషయమై కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దివ్యాంగుల రీ వెరిఫికేషన్ లో భాగంగా వెరిఫికేషన్ పూర్తైన వారి అర్హుల మరియు అనర్హుల జాబితాను సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద సంబంధిత అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు (పెద్ద కార్డు, చిన్నకార్డు) రాష్ట్ర వ్యాప్తంగా అందజేస్తున్నప్పటికీ ప్రొద్దుటూరు మున్సిపాలిటీ మరియు ప్రొద్దుటూరు రూరల్ మండలంలో సచివాలయాల నందు డిజిటల్ అసిస్టెంట్ లు తమకు సదరం సర్టిఫికెట్లు రెండు (పెద్దది, చిన్నది) కార్డులు ఇవ్వవలసి ఉండగా కేవలం పెద్ద కార్డు మాత్రమే ఇస్తూ చిన్న కార్డు ఇవ్వడం లేదని వివరించారు. ఈ విషయాన్ని తాము సచివాలయ సిబ్బందిని అడుగగా వారు స్పందించడం లేదని తెలిపారు. తాము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేయుటకు సదరం సర్టిఫికెట్ (పెద్దది, చిన్నది) ఉంటేనే అర్హులుగా గుర్తింపబడతాము. కావున సదరు సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఎంపిడిఓ అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ కాపీని వాట్సప్ ద్వారా మీకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వాట్సప్ ద్వారా కాపీని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బధ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మి కిషోర్ కమ్మగిరి రాముడు వెంకటసుబ్బయ్య హనుమంతు భాష నారాయణ ఆసిఫ్ తర దివ్యాంగులు పాల్గొన్నారు.

# డబ్బులు అడిగాడని రాయితో దాడి: వ్యక్తి మృతి

### డిఎస్పీ రాజేంద్రప్రసాద్



దువ్వూరు, మేజర్‌న్యూస్: దువ్వూరు మండలం బీమునిపాడు గ్రామం షెడ్యూల్డ్ కుల (యస్సి) మాల వర్గానికి చెందిన వ్యక్తి హత్యకు సంబంధించినది వివరాలు తెలిపిన ఎస్.ఐ వినోద్ కుమార్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డిఎస్పీ పి రాజేంద్రప్రసాద్ సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ సంఘటన 31వ ఆదివారం తేదిన రాత్రి 7.30 గంటలకు, దువ్వూరు మండలం, బీమునిపాడు గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద జరిగింది. దువ్వూరు మండలం, సంగటిదిమ్మాయపల్లె గ్రామానికి చెందిన నిందితుడు ప్రొద్దుటూరు నాగ దస్తగిరి, దూదేకుల కులం అను వ్యక్తి దువ్వూరు మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన మృతుడు అయిన జేస్టాది దివాకర్, వయసు:(35) సంవత్సరాలు, తండ్రి: సుధాకర్, కులంయస్సి మాల, వద్ద రూ.10,000/- మొత్తాన్ని అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించకపోవడం వలన మృతుడు నిందితుడిని ఒత్తిడి చేసి దుర్భాషలాడటం వలన నిందితుడు మృతుడిని తలపై రాతితో కొట్టడం వలన మృతుడికి తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే మృతుడిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు రాత్రి 9.05 గంటలకు మృతుడు మరణించినట్లుగా తెలిపారు. ఈ విషయమై సోమవారం మృతుడి తల్లి అయిన జేస్టాది మరియమ్మ దువ్వూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు అయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కూటమి ప్రభుత్వ హయాంలో ప్రొద్దుటూరులో అభివృద్ధి ఎక్కడ జరిగింది



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ హయాంలో ప్రొద్దుటూరులో అభివృద్ధి ఎక్కడ జరిగిందని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సి.ఎస్. ఖాజా మోహిద్దీన్ ప్రశ్నించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అభివృద్ధి జరగడం లేదని తెలిపారు. రోడ్లపై రోడ్డు వేశారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ని విమర్శించే ముందు గతంలో 25 సంవత్సరాల పాటు ఎమ్మెల్యే గా వున్న ప్రస్తుత ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి ఎక్కడా రోడ్డుపై రోడ్డు వేయ లేదా అని ప్రశ్నించారు. కేవలం ప్రొద్దుటూరు ఔట్ స్కర్ట్స్ లోనే నూతన రోడ్డు వేసే అవకాశం వుంటుందని గమనించాలని సూచించారు. తాము కమిషనర్ ను ఎక్కడా అవినీతి పరుడని పేర్కొనలేదని, అనుభవం లేని వ్యక్తి అనలేదని ఆ అనుభవం ఉన్న వ్యక్తి కేవలం ప్రతి నెల కౌన్సిల్ అత్యవసర లేదా సాధారణ సమావేశం ఎందుకు నిర్వహించారనే ప్రశ్నించామని వివరించారు. తమ పాలనలో డిప్యూటేషన్ పై వచ్చిన ఇరువురు కమిషనర్లు సక్రమంగా కౌన్సిల్ సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.70 వేలు పలికిన చవ్వాసుభాకర రెడ్డి కాలనీ గణేష్ లడ్డు

### గణేష్ లడ్డూను 70 వేలకు దక్కించుకున్న పెద్దకుడాల మోహన్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని బైపాస్ రోడ్డు లో గల చవ్వాసుభాకర్ రెడ్డి కాలనీ శివ పుత్ర గణపతి ఉత్సవ మండపం వద్ద పోటాపోటీగా నిర్వహించిన లడ్డు ప్రసాద వేలం కార్యక్రమంలో రికార్డ్ స్థాయి లో 70 వేలరూపాయలకు కాలనీవాసి పెద్ద కుడాలకు చెందిన పెద్దమల్లు మో హన్ రెడ్డి దక్కించుకున్నారు. గత సంవత్సరం కేవలం 26 వేల రూపాయలకే వేలంలో ధర పలికిన లడ్డు, ఈసారి 70 వేల రూపాయలకు చేరుకోవడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ మొత్తంతో వచ్చే ఏడాది మరింత దిగ్విజయంగా గణేష్ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. వేలం అనంతరం మేళతాళాలతో, పురోహితుల ఆశీర్వచనాలతో, భక్తుల హర్షధ్వనాల మధ్య లడ్డు ప్రసాదాన్ని ఊరేగింపుగా మోహన్ రెడ్డి ఇంటికి చేర్చడం జరిగింది. తమకు ఇష్టదైవమైన గణేశుని లడ్డు ప్రసాదం వెలకట్టలేని, అమూల్యమైనదని, అందుకే తాను పెద్దమొత్తాన్ని వెచ్చించి తన కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాల సిద్ధి కోసం వేలంలో దక్కించుకున్నానని, కాలనీవాసులు సుఖసంతోషాలతో ఆగణపతి దివ్యాశీస్సులతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సుభాకర్ రెడ్డి కాలనీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ చైర్మన్ అహల్య ఎరికలరెడ్డి దంపతులు, సభ్యులు శివారెడ్డి, నాగిరెడ్డి సునీల్ స్వామి, రఘునాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోపాల్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, నిమ్మ కాయల శీను, రామ చంద్రారెడ్డి, ప్రహ్లాద రావు తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో వ్యక్తి పై దాడి



**పులివెందుల క్రైమ్, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని పాత సంత మార్కెట్లో పాత కక్షలు మనసులో పెట్టుకొని కృష్ణయ్య యాదవ్ అనే వ్యక్తిపై నాగరాజు యాదవ్ దాడికి పాల్పడ్డారు. దీంతో కృష్ణయ్య యాదవ్ కు తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై విష్ణు నారాయణ కథనం మేరకు కృష్ణయ్య యాదవ్, నాగరాజు యాదవ్‌ల మధ్య ఒక ఇంటి విషయమై తగాదాలు ఉన్నాయి.గతంలో నాగరాజు యాదవ్ పై కృష్ణయ్య దాడి చేసి గాయపరిచారు. ఇది మనసులో పెట్టుకున్న నాగరాజు యాదవ్ సోమవారం పింఛన్ డబ్బుల కోసం పులివెందులకు వచ్చి పాత మార్కెట్‌లో మద్యం సేవిస్తూ ఉన్న విషయాన్ని నాగరాజు గ్రహించి, నాగరాజు అక్కడికి చేరుకొని అతనిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో కృష్ణయ్య యాదవ్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పోలీసుల సహాయంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కృష్ణయ్య యాదవ్ కు ఎలాంటి ప్రమాదం లేదని ఎస్సై తెలిపారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. అంతకుమునుపు డిఎస్పి మురళి నాయక్, రూరల్ సీఐ రమణ ఆస్పత్రికి వెళ్లి సంఘటనపై ఆరా తీశారు.

# ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను రెగ్యులర్‌గా తనిఖీలు నిర్వహించాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగ శివకుమార్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు చూస్తున్నామని అన్నారు. జిల్లాలో హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు,చెన్నై వంటి ప్రాంతాలకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు వెళ్లడం జరుగుతున్నదని అన్నారు.పండగల పూట అధిక ధరలతో ఛార్జీలు వసూలు చేసే ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు వారికి దారిన భద్రత కల్పించడంలో విఫలం చెందుతున్నారని అన్నారు.ప్రొద్దుటూరు కు చెందిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చూశామని చాలా బాధాకరం అన్నారు. ఇది మొదటి సారి కాదని గతంలో కూడా ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని అన్నారు.ముఖ్యంగా డ్రైవర్లకు పని భారం ఒక్కరినే సింగిల్ డ్రైవర్లతో బస్సులు నడిపించడంతో ఓవర్ డ్యూటీ లు చేయించడంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.రవాణా శాఖ అధికారులు రెగ్యులర్ తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సుల పై కేసులు నమోదు చేసి బాధ్యులు పై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడంతోనే ఇటువంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయని అన్నారు.



# పులివెందులకు చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

### అందరినీ ఆప్యాయంగా పలకరించిన వైయస్ జగన్ అడుగడుగునా ఘన స్వాగతం పలికిన అభిమానులు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత 3 రోజుల కడప జిల్లా పులివెందుల పర్యటన లో భాగంగా సోమవారం సాయంత్రం పులివెందులకు చేరుకున్నారు. జగన్మోహన్ రెడ్డి సోమవారం సాయంత్రం బెంగళూరు నుండి ప్రత్యేక హెలికాప్టర్లో ఐదున్నర గంటలకు పులివెందులకు చేరుకున్నారు. అనంతరం ఆయన కాన్వాయి భాకరాపురంలోని మాజీ సీఎం క్యాంప్ ఆఫీసుకు చేరుకున్నారు. జగన్మోహన్ రెడ్డిని ఎలిపాడ్ నుండి రోడ్డు కిరు వైపులా వైకాపా నాయకులు కార్యకర్తలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన క్యాంప్ ఆఫీసులో ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను ఆయన అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం వేంపల్లి మండలం లోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొని తండ్రికి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం పులివెందుల క్యాంప్ ఆఫీస్ కి చేరుకొని అక్కడనుండిలింగాల మండలం అంబకపల్లె గ్రామ సమీపంలోని గంగమ్మకుంటకు జలహారతి ఇవ్వనున్నారు. అనంతరం పులివెందుల క్యాంప కార్యాలయంలో ప్రజా దర్బార్‌లో పాల్గొంటున్నారు. ఆయనతోపాటు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని చిన్న యర సాల గ్రామానికి చెందిన చిన్న గురవయ్య (45 సం..లు) అనే కౌలు రైతు పొలం పనులు చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రూ.65 వేలకు పలికిన గణనాథుని లడ్డు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని రాఘవేంద్ర స్వామి వీధిలో ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ని మండపం వద్ద లడ్డు వేలంపాట సోమవారం నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు నిర్వహించి ఆదివారం రోజు ఏర్పాటు చేసిన ఈ వేలం పాటలో పెద్ద లడ్డు 65000 రూపాయలకు ,ఆదిరెడ్డి చెన్నూరు కార్తీక్ లు దక్కించుకున్నారు. చిన్న లడ్డు నిరూప 31500 రూపాయలకు దకిచ్చుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగి శుభాలు కలుగుతాయనిలడ్డు వేలం పాట పాడి గణనాథుని లడ్డు కైవసం చేసుకోవడం చాలా ఆనందాన్ని కలిగిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గణనాథుని నిమజ్జన కార్యక్రమాలను మేల వాయిద్యాలు రంగోలి చల్లుకుంటూ జై గణేశా జై జై గణేశా అనే నినాదాలతో అట్టహాసంగా ఆనందోత్సవాల మధ్య నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నెలో స్మార్ట్ కిచెన్ ప్రారంభానికి సర్వం సిద్ధం

### రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించనున్న కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నిర్మించబడిన డొక్కా సీతమ్మ స్మార్ట్ సెంట్రల్ కిచెన్ ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అలాగే మండల మరియు జిల్లా అధికారులు రాత్రి, పగలు తేడా లేకుండా కృషి చేస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సెంట్రల్ కిచెన్ లో ఏర్పాటు చేసిన స్టీమ్ కుకింగ్ యూనిట్లు, బల్క్ కుకింగ్ ఏరియా వంటివి పిల్లల పోషకాహార అవసరాలకు తగినట్లు అత్యాధునికంగా తయారయ్యాయి మండల విద్యాశాఖ అధికారి రమాదేవి ఈ ఏర్పాట్లను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ, పాఠశాల సిబ్బందికి ఉత్సాహం కలిగిస్తూ ముందుండి నడిపించారు. ఆమె మాట్లాడుతూ,"పిల్లల కోసం ఏ కార్యక్రమమైనా మా ఇంటి కార్యక్రమంలాగే భావిస్తాం. వారి భవిష్యత్‌కు మేలు జరిగే దిశగా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం," అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా జరిగిన ఏర్పాట్లను పరిశీలించేందుకు సోమవారం సాయంత్రం సెంట్రల్ కిచెన్ ను జిల్లా, మండల అధికారులు సందర్శించారు. డీఈవో శంషుద్దీన్, సమగ్ర శిక్ష ఏపీసీ నిత్యానంద రాజు, ఏఎంఓ వీరేంద్ర, ఇన్చార్జ్ సీఎంవో విజయ భాస్కర్, డిస్టిక్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజు, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ అన్నం రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్మార్ట్ కిచెన్ ప్రారంభంతో మధ్యాహ్న భోజనాల నాణ్యత పెరిగి, పిల్లలకు ఆహార భద్రత మరింత మెరుగవుతుందని అధికారుల ఆశాభావం వ్యక్తమైంది. విద్యార్థుల ఆరోగ్యం, అభివృద్ధి దృష్ట్యా ఇది ఒక పెద్ద ముందడుగు అనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.

# రూ.20 వేలు పలికిన మోక్ష గణపతి లడ్డు




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని మారుతీ హాల్ రోడ్డు సమీపాన వినాయక చవితి పండుగను పురస్క రించుకుని మోక్ష గణపతి వద్ద గోపనపల్లి ప్రతాప్ 20 వేల రూపాయలకు వేలంపాటలో లడ్డు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం వినాయక చవితి పండు గను పురస్కరించుకుని ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించి ఆదివారం మోక్ష గణపతి నిమర్జనం కార్య క్రమాల్లో భాగంగా లడ్డు వేలంపాటలో 20 వేల రూపాయలకు పాట పాడి దక్కించుకోవడం జరిగిందన్నారు. అనంతరం నిమజ్జన కార్య క్రమాలలో మేల వాయిద్యాల మధ్య రంగోలి చల్లుకుంటూ జై గణేష జై జై గణేష నినాదాలతో ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోక్ష గణేష కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రప్రభ వాహనంపై దర్శనం ఇచ్చిన శ్రీరంగనాథ స్వామి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజా ఉత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి భూదేవి సమతుడైన శ్రీ రంగనాథ స్వాముల వారికి ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అంతకు మునుపు స్వామివారి మూలవిరాటుకు ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి ఈవో వెంకటరమణ ఆలయ సిబ్బంది విజయ్ కుమార్, పురుషోత్తం ఆలయ ధర్మకర్తలు ఉబయదారులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లోకేష్ స్పందించండి లేని పక్షంలో ఆందోళనలు

### ఆర్.ఎస్.ఎఫ్.డిమాండ్




**పెండ్లిమర్రి,,మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు నిధుల కొరతతో అభివృద్ధి లో వెనుకబడిన యోగి వేమన విశ్వ విద్యాలయం కు 100 కోట్ల నిధులు కేటాయించేటట్లు హామీ ఇవ్వాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం వైవియు ప్రధాన ద్వారం వద్ద విద్యార్థుల తో కలిసి ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వై.వి.యు ఏర్పాటు దాదాపు 20 సంవత్సరాలు అవుతున్నా ఇంకా అభివృద్ధిలో వెనుకబడి వుందని... పరిశోధనలు, భోధన లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు వై వి యు కు వున్నా, నిధుల లేమి కారణంగా ప్రముఖ యూనివర్సిటీ ల స్థాయిలో నిలబడలేక పోతుందన్నారు. జిల్లాలో డిగ్రీ చదువుకున్న విద్యార్థులకు ఉన్నత చదువులు, పరిశోధనలకు తద్వారా మంచి భవిష్యత్తు విద్యార్థులకు వుండాలంటే యూనివర్సిటీలే కేంద్రాలని, అలాంటి వాటిలో ఉమ్మడి కడప జిల్లాలోని యోగి వేమన విశ్వ విద్యాలయం కాగా నిధుల లేమి కారణంగా అభివృద్ధి లో వెనుకబడి ఉందని, పేద మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువుకు దూరం అవుతున్నారన్నారు..2006 సం.లో యూనివర్సిటీ ఏర్పాటు సమయంలో అప్పటి ప్రభుత్వం 100 కోట్ల రూ. బడ్జెట్ తో 700 ఎకరాల్లో ప్రణాళికలు వేసి ఏర్పాటు చేశారని,అప్పట్లో సర్ సివి.రామన్ సైన్స్ బిల్డింగ్, పరీక్షల విభాగ భవనం, హాస్టల్ భవనాలు, గెస్ట్ హౌస్ 70 కోట్ల రూ. తో పూర్తికాగా మిగతా 30 రూ. నిధులు అప్పటి అధికారుల నిర్లక్ష్యంతో వెనక్కు వెళ్లాయన్నారు. దీంతో అర్థంతరంగా , మేనేజ్మెంట్ బిల్డింగ్ లు, ప్రహరీ గోడ నిర్మాణ దశలో ఆగిపోయాయి. 2006 సం. లో వై.వి.యు ఏర్పాటు ప్రణాళికలో భాగంగా వున్నా వైస్ ఛాన్సెలర్ బంగ్లా కు 2 కోట్లు, 50 లక్షలు, రిజిస్ట్రార్ బంగ్లాకు కోటి 50 లక్షలు,టీచింగ్ ఫ్యాకల్టీ క్వార్టర్స్ కు 5 కోట్ల 50 లక్షలు, నాన్ టీచింగ్ క్వార్టర్స్ కు 4 కోట్ల 50 లక్షలు, ఆడిటోరియం, స్కూల్, హెల్త్ సెంటర్ వీటన్నింటికి కేటాయించగా అప్పటి యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం, స్వార్థం వలన నిర్మాణానికి నోచుకోలేకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైవియు ప్రణాళికలో వున్నా ఇవన్నీ పూర్తయి ఉంటే దేశంలోనే ప్రముఖ స్థానంలో ఉండేదన్నారు. ఈ 20 సం. లలో రాష్ట్రంలోని మిగతా యూనివర్సిటీ లకే అధికంగా నిధులు కేటాయించారు, కానీ వై.వి.యు.. ని పట్టించు కోలేదన్నారు... పరిశోధనలు, బోధన ల్లో ముందున్న, మౌలిక వసతుల లేమి కారణంగా వెనుకబడిన యూనివర్సిటీ గానే పరిగణి స్తున్నారన్నారు. ఇంకా వర్సిటీలో ఉండాల్సిన ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్,లా, బి.ఎడ్ లాంటి కోర్స్ లను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. అందుకనే వెనుకబడిన ప్రాంతమైన కడప జిల్లాలో వున్నా వై వి యు అభివృద్ధి కి 100 కోట్ల రూ. నిధులు కేటాయించి నిర్మాణం దశలో ఆగిపోయిన, వై.వి.యు ప్రణాళికలో భాగంగా నిర్మించాల్సిన భవనాలకు నిధులు కేటాయించాలని, ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేయాలనీ, కొత్త కోర్స్ లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా పర్యటన కు వస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు స్పందించి వై.వి.యు.. కు నిధులు కేటాయించే చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వై.వి.యు ఆర్ఎస్ఎఫ్ కన్వీనర్ నరసింహులు నాయకులు సునీల్, ఉపేంద్ర, కిరణ్ పాల్గొన్నారు.

# కూటమి నేతల మాటలు హాస్యాస్పదం

## సూపర్ సిక్స్ హామీలు పాక్షికంగానే అమలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని కూటమి నేతల మాటలు హాస్యాస్పదమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చేందుకు సూపర్ సిక్స్ ప్రధాన కారణమన్నారు. అయితే ఆ హామీల్లో ప్రధానమైనవి ఇంకా అమలుకు నోచుకోలేదన్నారు. యువతకు సంబంధించి నిరుద్యోగ భృతి అతిగతి లేదన్నారు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు, ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1500 లు ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇంతవరకు అమలు కాలేదన్నారు. అలాగే ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని చెప్పారన్నారు. ఇవన్నీ వచ్చే అక్టోబర్ నెల నుంచైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం గతేడాది అమలు కాలేదని, పెండింగ్ బకాయిలు రైతులకు ఇవ్వాలని తులసిరెడ్డి అన్నారు. వీటన్నింటినీ పూర్తిగా అమలు చేశాక సూపర్ సిక్స్, హిట్ అంటే అర్థం ఉంటుందని, ఇప్పుడే సూపర్ హిట్ అని అనడం సమంజసం కాదన్నారు.

# రాష్ట్రపతి అవార్ణ గ్రహీతకు సన్మానం



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** ఇటీవల రాష్ట్ర పతి ' సిటిజన్ మెడల్ కు ' ఎంపికైన కలసపాడు మండలం, కొండపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ కోస్ట్ గార్డ్ పాలకొలను రమగారెడ్డి ని కలప పాడు లో? ఎస్.కె విద్యా సంస్థల వారు ఘనంగా. సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.కె విద్యా సంస్థల సి. ఏ.ఓ హెచ్. ఎం ఖాదీ మాట్లాడుతూ, నావికాదళంలో పని చేస్తం, మనదేశానికి చెందిన కొంత మంది జాలర్లను. పాకిస్తాన్ సైన్యం పట్టుకొని వెళుతుంటే, వారిచేర-నుండి రక్షించి, సాహసాన్ని ప్రదర్శించి,యువతకు ఆదర్శ ప్రాయంగా నిలిచారని కొనియాడారు.ఆయన మన మండలానికి చెందినందుకు గర్వకారణంగా వుందన్నారు.కార్యక్రమంతో హెడ్ మాస్టర్ మురళీ మోహనరెడ్డి, కళాశాల ప్రిన్సిపాత, జి వెంకటరెడ్డి లెక్చరర్స్,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**కలసపాడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా టిడిపి నియోకవర్గ నేత మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ, నియోజక వర్గ ఇన్చార్జి యువనేత కొణిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు కలసపాడు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గత ప్రభుత్వం కంటే నేటి అధికార టిడిపి ప్రభుత్వం ముందంజలో ఉందని మండల అధ్యక్షుడు గోపవరం వెంకట్రాంరెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకుడు యువకుడు బుస్కె శ్రావణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజనా సచివాలయ సిబ్బంది, పాల్గొని లబ్ధిదా రులు అందరికీ అందుబాటులో ఉండి వారికి పంపిణీ చేయాల్సిన పెన్షన్ పరిశీ లించారు. లబ్ధిదారులకు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ దారులు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు అక్కివారిపల్లె కలసపాడు గ్రా మాలలో అన్నివర్గాల వారికి అండగా టిడిపి నేతలు అందుబాటులో ఉండి అర్హు లైన వారికి ప్రభుత్వ పథకాలను పొందేందుకు కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సలీం నారాయణ నజీర్ పాల్గొన్నారు.

# మాకు ఒక రోజు కావాలి- డ్రైవర్స్ డే ప్రకటించాలి

## జనసంచారంలో మాకు ఒకరోజు సెలవు కావాలి - వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించిన రోజు అవుతుంది

## సేఫ్టీ డ్రైవర్ల అసోసియేషన్ యూనియన్ ప్రెసిడెంట్ వై జయరాం రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై జయరాం అధ్యక్షతన డ్రైవర్ల ఆధ్వర్యంలో సోమవారం పులివెందుల పట్టణ పరిధిలోని పూలంగళ్ళ సర్కిల్ వద్ద మాకు ఒకరోజు కావాలి అది డ్రైవర్ల డేగా ప్రకటించాలని, జనసంచారంలో మాకు ఒకరోజు సెలవుగా ప్రకటిస్తే ఆరోజు వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించిన వారమవుతావని, డ్రైవర్లు డిమాండ్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ట్రాఫిక్ ఏఎస్ఐ చంద్రశేఖర్ లు హాజరై ముందుగా పూలంగల సర్కిల్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవర్ డే గా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుకోవడం మంచిదేనని, జనసంచారంలో డ్రైవర్ల కంటూ ఒకరోజు సెలవు దినముగా ప్రకటిస్తే ఆరోజు వాతావరణ కాలుష్యం కొంతవరకు తగ్గుతుందని, ప్రతి డ్రైవరు ప్రతిరోజు 8 గంటల మాత్రమే డ్రైవింగ్ చేయాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, డ్రైవర్లు ప్రయాణికుల గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడమే కాకుండా వారి పట్ల సామాజిక బాధ్యతతో మెలగాలని, ప్రయాణ సమయాలలో చెడు వేసనాలకు దూరంగా ఉండాలని, డ్రైవర్ల పాత్ర



కీలకమైనదని, ప్రతి వాహనానికి డ్రైవర్ కి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని ఏదైనా అనుకోకుండా ప్రమాదం సంభవించినప్పుడు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. డ్రైవర్లలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు 'డ్రైవర్స్ డే'ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ వై బసిరెడ్డి, జిల్లా జాయింట్ సెక్రెటరీ జి శివ కిషోర్ రెడ్డి, ప్రొద్దుటూరు వరలక్ష్మి డ్రైవర్స్ యూనియన్ సభ్యులు, పులివెందుల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# మిట్ట మల్లేశ్వరునికి విశేష పూజలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఎంతో పురాతనమైన ప్రసిద్ధి గాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో మిట్టమల్లేశ్వరునికి సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర శివ ఆధ్వ ర్యంలో స్వామి వారికి పంచామృత అభి షేకం భస్మాభిషేకం సహస్రనామ అష్టోత్తర శతనా మావళి, భస్మాభిషేకం ,లింగాష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర రెడ్డి నిర్వహకులు మాట్లాడుతూ సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తిశ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## డిఎంహెచ్ఓ డాక్టర్ నాగరాజు

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని ఏ.ఆర్.టి. క్లినిక్స్,ఏ.ఆర్.టి. బ్యాంక్స్ ,సరోగసీ సెంటర్లు నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు ఒక ప్రకటనలో హెచ్చరించారు. కచ్చితంగా (రెగ్యులేషన్) యాక్ట్ 2021 సరోగసీ (రెగ్యులేషన్) యాక్ట్ 2021 ప్రకారం నిబంధనలు పాటించాలి. ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం క్రింది మార్గదర్శకాలు పాటించాలి అని తెలిపారు.అన్ని ఏఆర్టీ క్లినిక్‌లు, బ్యాంకులు సంబంధిత అథారిటీ వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.ఐవిఎఫ్,ఐయుఐ,ఇక్సీవంటి చికిత్సలు కేవలం అర్హులైన నిపుణుల పర్యవేక్షణలో మాత్రమే జరగాలి.ఈ పరీక్షలు చేయు స్త్రీ వ్యాధి నిపుణులు వారి ఫెసిలిటీని తప్పనిసరిగా ఏఆర్టీ (లెవెల్-1) గా రిజిస్ట్రేషన్ చేసుకొనవలసిందిగా తెలియజేయడమైనది. రోగుల నుండి అవగాహనతో కూడిన సమ్మతి తప్పనిసరిగా పొందాలి. గుడ్డు, వీర్యం,భ్రూణాల విక్రయం, వాణిజ్య సరోగసీ విధానాన్ని 2021 సరోగసీ చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయి.సరోగేట్ తల్లుల ఆరోగ్యం, గౌరవం, హక్కులు కాపాడాలి, పరోపకార సరోగసీకి మాత్రమే సహకారం ఇవ్వాలి. ప్రజలు సంతానాలేమి చికిత్స కోసం తప్పనిసరిగా నమోదైన క్లినిక్‌లను మాత్రమే సంప్రదించాలి. వాణిజ్య సరోగసీ ప్రకటనలు లేదా బ్రోకర్ల ప్రలోభాలకు లోనుకావద్దు.

# భక్తి శ్రద్ధలతో సాగుతున్న గణేశుని నిమజ్జనం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 27వ తేదీ బుధవారం వినాయక చవితి పండుగను ప్రొద్దుటూరు లో అంగరంగ వైభవంగా నిర్వహించి, వాడవాడలా గణేషుని ప్రతిమలు ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం 3వ రోజు నుంచి బొజ్జ గణపయ్యకు నిమజ్జనాలు ప్రారంభించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సోమవారం 6వ రోజు కూడా ప్రొద్దుటూరు పట్టణ, మండల పరిధిలో నిమజ్జన పర్వం సాగింది. పట్టణ, మండల పరిధిలోని పలు విగ్రహములను గ్రామోత్సవం గా బాణసంచా పేలుళ్ళ, డప్పు వాయిద్యాల నడుమ, రంగులు చల్లుకుంటూ ఆనందంగా నిమజ్జనం నిర్వహించారు. కాగా నిమజ్జనం సందర్భంగా కామనూరు బ్రిడ్జ్, అల్లాడుపల్లె కుందూ వద్ద పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు, సహాయక చర్యలు ఏర్పాటు చేశారు.



# సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని జేవివి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షామీర్ భాష, శివరామ్ తెలిపారు. జనవిజ్ఞాన వేదిక కడప జిల్లా కమిటీని ఆదివారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయంలో జరిగిన మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు దేవదత్తం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా షామీర్ భాష , ప్రధాన కార్యదర్శిగా శివరామ్, సమత కన్వీనర్ గా రామసుబ్బమ్మ లను ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా బాలబయన్న, దేవదత్తం, వెంకటసుబ్బయ్య, వెంకటరామరాజు, రవూఫ్ భాష, పి. మహేష్ లను, కార్యదర్శులుగా రాజేష్, నరసింహారెడ్డి, ప్రసన్నకుమార్, డేవిడ్ రాజ్,ఖాసిం వల్లి,కిరణ్ కుమార్‌లను, గౌరవ అధ్యక్షులుగా ప్రొఫెసర్ వెంకట రామిరెడ్డి, డాక్టర్ రాజావెంగళ్ రెడ్డి, రఘునాథరెడ్డి, గౌరవ సలహాదారులుగా



కుమారస్వామిరెడ్డి, రామచంద్రారెడ్డి, గోపీనాథ్ రెడ్డి, గంగాధర్ రెడ్డి లతో పాటు కార్యవర్గ సభ్యులుగా పది మందిని, విద్య, ఆరోగ్యం, పర్యావరణం, సైన్స్ టెక్నాలజీ, యూత్, సాహిత్యం, సాంస్కృతిక సబ్ కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్య, ఆరోగ్యం, పర్యావరణ రంగాల్లో కృషిని పెంచుతామని, సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జిల్లా కార్యవర్గం అంతా కృషి చేస్తామని వివరించారు.

# 'లోకనాథుడైన శివుని కీర్తించిన లోకనాథం'

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఆర్త జనవత్సలుడైన మహా శివుని సాంబయా, నీలకంధరా అంటూ వివిధ నామాలతో స్తుతిస్తూ లోకనాథం తనకు శివుని పై ఉన్న అపార భక్తిని చాటుకున్నారని ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం వారి ఆధ్వర్యంలో 'విద్యా తపస్వి' చిత్ర,బంధ, గర్భ కవితా నిపుణులు మామిళ్ళ వెంకటరంగయ్య గారి లోకనాథం రచించిన 'శ్రీ శివ శతకద్వయం' (సాంబయా శతకం, నీలకంధరా శతకం) ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం పాత కడప సనాతన ధర్మ సామూహిక ప్రార్ధన దేవాలయాల సంస్థ ప్రాంగణంలో జరిగింది. సభాధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ శివ భక్తి యందు అనురక్తుడైన లోకనాథం శివునికి పద్యాలనే పుష్పాలతో పూజ చేసి, కవితా హారతిని సమర్పించారని,ఆయన పద్యాన్ని అనర్గళంగా నడిపించగల దిట్టని, లయబద్ధంగా రాగాలాపన చేయగల సమర్థుడని, రెండు శతకాల్లో పద్యాలను మనోజ్ఞంగా మృదు మధుర శబ్దాలతో రాశారన్నారు. ముఖ్యఅతిథి కాల్వ సోమ కళానాథరెడ్డి ప్రసంగిస్తూ లోకనాథం శివుని కీర్తిస్తూ గుణ, రూప వర్ణనలతో పాటు వైరాగ్య భావాన్ని, ఆర్తిని, పశ్చాత్తాపాన్ని వ్యక్తపరచారని, ఆయన పద్యాన్ని భక్తి భావం తో



వశపరచుకున్న కార్యశీలుడని, ఆర్ధిని రంగరించి,భక్తిని జోడించి శివునికి నివేదించుకున్న భక్తాగ్రేసరుడన్నారు. ఆత్మీయ అతిథి కాల్వ అర్జున్ రెడ్డి ప్రసంగిస్తూ 65 సంవత్సరాల వయసులో పద్య విద్యను అభ్యసించించి రెండు సంవత్సరాల్లోనే లోకనాథం చిత్ర,గర్భ, బంధ కవిత్వాలను రాయడం ఆయన భక్తి తత్పరతకు, మేధాశక్తికి నిదర్శనమన్నారు. అనంతరం కవిని ఘనంగా సత్కరించారు. లోకనాథం స్పందిస్తూ కేవలం నేను నిమిత్తమాత్రునేనని, ఈశ్వరానుగ్రహం వల్లే ఈ శతకాలు రాశానని, నా సంకల్పం ఫలించిందని, సంకల్ప ప్రధాత ఈశ్వరుడే అన్నారు. కార్యక్రమంలో వెన్నపూస ముని రెడ్డి, దిలీప్ జైన్, అవ్వారు సత్యనారాయణ,సాగర్ స్వామి, సుధాకర్, ఆధ్యాత్మిక చింతనాపరులు,భక్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన కూటమితోనే సాధ్యం

## - మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** సంక్షేమ పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి సీనియర్ నేత, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ అన్నారు. సోమవారం కొత్తగా మంజూరైన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అలాగే సిఎం చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లబ్ధిదారులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. భర్త చనిపోయి... వీరి స్థానంలో వితంతులకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్ష మందికి పెన్షన్ పంపిణీ చేయడం శుభపరిణామం అన్నారు. కొత్త పెన్షన్ దారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, రమణ, శివశంకర్, సచివాలయ కార్యదర్శి కొండయ్య, వెల్ఫేర్ శ్రీనివాసులు, విఆర్ఓ యుగంధర్ పాల్గొన్నారు.

# పి జె ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

## - తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి - ఎంపీడీవో సి. రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలతహసీల్దార్ సోమవారం ఏర్పాటు చేసే ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలనితహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి, మండల అభివృద్ధి అధికారి సి. రామకృష్ణ లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ లు మాట్లాడుతూ మండల స్థాయిలో వచ్చే అర్జీలతోపాటు, గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అన్ని శాఖల అధికారులు తప్పని సరిగా హాజరవుతూ వారి వారి శాఖలకు సంబంధించిన ఫిర్యా దులను స్వీకరించి తక్షణమే పరిష్కార మార్గం చూడాలనివారు సూచించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, హౌసింగ్ వర్కిఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# అనాథల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకం

## ల్యాబ్ రామ్మోహన్ రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రుల ఆలనా పాలన చూడాల్సిన బాధ్యత వారి కొడుకులపై ఎంతైనా ఉంది. కానీ సమాజంలో కొందరు వారిని చూడకుండా వదిలేయడంతో అనాథలుగా మారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి అనాథల ఆకలి తీర్చేందుకు ప్రతి ఒక్కరం చేయి చేయి కలిపి సహాయపడదామని మన్నూరు చారి టబుల్ ట్రస్ట్ అధినేత,సీనియర్ జర్నలిస్ట్, ల్యాబ్ రామమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. కడప జిల్లా కాశినాయన మండలంలోని వివేకానంద సేవా ఆశ్రమంలో, అనాదల మధ్య ఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా అనాథలకు అన్నదానం చేసి,పండ్లు,స్వీట్స్, చీరలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథల మధ్య తన 62 వ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అనాథల కొరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానన్నారు. ఉచితమెడికల్ క్యాంపులు, రోగులకు ఉచితంగా మందులు, అనాథలకు బట్టలు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తన ల్యాబ్ ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా రక్తపరిక్షలు, బ్లడ్ గ్రూపులు తెలపడం, రక్తదాన కార్యక్రమాలు నిర్వహించే వారమన్నారు. దేవుడు తనకిచ్చిన



సంపాదనలో సేవకు కొంత ఉపయోగిస్తు న్నామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈసందర్భంగా ఆయనను పలువురు ఘనంగా సన్మానించారు. అనంతరం అనాథలు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని రామ్మోహన్ రెడ్డిని వారు దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గావాణి సేవాసమితి సభ్యులు నారాయణమ్మ,రత్నమ్మ, కత్తెరగండ్ల శివాలయం చైర్మన్ శ్రీనివాసులు, సురపురెడ్డి రమణారెడ్డి, వివేకానంద సేవాశ్రమం నిర్వాహకులు రామకృష్ణ రెడ్డి, రామతులసి, పాత్రికేయులు బాలస్వామి, కమల్, ఓబయ్య,షరీఫ్,భాస్కర్ రెడ్డి,నరసింహులు, రామచంద్ర, బ్రహ్మయ్య, దాదాపీర్, గురుస్వామి, మనోహర్ రెడ్డి,సాల్మన్, శ్రీకాంత్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చంద్రబాబు బాటలు

## టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి 1995లో సెప్టెంబర్ 1న ముఖ్య మంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించి, మూడు దశాబ్దాలు పూర్తి చేసుకున్నారని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి సోమవారం గుర్తు చేశారు. దూరదృష్టి కలిగిన నాయకుడిగ రాబోయే 50 సంవత్సరాల అభివృద్ధి అవస రాలను ముందుగానే ఊహించి, ఆదిశగా బాటలు వేసిన వ్యక్తి, ఆయన వల్లే హైదరాబాద్ అంటే అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్, హైటెక్ సిటీ గుర్తుకు వస్తాయన్నారు. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నిర్మాణం ఆయన సంకల్పానికి నిదర్శనమన్నారు. ఆయన పేరు దేశానికి, ప్రపంచానికి తెలిసిన పేరుని, రాబోయే రోజుల్లో అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేసి, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం ఆయన సంకల్పం అన్నారు. భవిష్యత్తులో యువతకు మార్గదర్శకుడిగా నిలిచే చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తారని, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి, ఎన్నో విజయాలు సాధించే దిశగా దీవించాలని, సమైక్య ఆంధ్రప్రదేశ్ నుండి నవ్యాంధ్రప్రదేశ్ వరకు అభివృద్ధి నిర్మాణం, సాంకేతిక విప్లవం, మహిళల సాధికారత, రైతు సంక్షేమం, యువత ఉపాధి, ప్రతి రంగంలో చంద్రబాబు ముద్ర ఉందన్నారు. ప్రజాస్వామ్యం, అభివృద్ధి, సంక్షేమం అనే మూడు స్తంభాలపై రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న చంద్రబాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్‌పై అవగాహన సదస్సు

## డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రమేష్ బాబు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు పోరుమామిళ్లలో నిర్వహించడం చాలా సంతోషమని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ అన్ని రకాల క్యాన్సర్ వ్యాధులను ముందుగా గుర్తించి చికిత్స చేసుకోవడం ద్వారా మరణాలను గణనీయంగా తగ్గించవచ్చు అని పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధి నివారించేందుకు ముందుగా తీసుకోవాల్సిన పరీక్షల గురించి వివరించారు. ఇలాంటి సదస్సులు నిర్వహించడం వలన గ్రామీణ ప్రాంత వైద్యులకు ఎంతో ఉపయోగకరమని డాక్టర్ కళ్యాణ్ తెలిపారు. అనంతరం డాక్టర్ రమేష్ కు డాక్టర్ కళ్యాణ్ అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజేశ్వరి,శశివర్ధన్, బాలకృష్ణారెడ్డి, జనార్దన్, కార్తీక్, మృదుల, జయరాం, రంగారెడ్డి, లక్ష్మి, శివకృష్ణ, సునీల్ లు పాల్గొన్నారు.

# బసవి రమేష్ మృతి పార్టీకి తీరని లోటు

## జనసేన నాయకులు




**కలసపాడు మేజర్‌న్యూస్ :** పిఓసి బసవి రమేష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన నియోజకవర్గ జనసేన నాయకులు భవనాసీ ఈశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీకి అహర్నిశలు కృషి చేసి పార్టీని బలోపేతం చేశాడని మంచి నాయకుడిని కోల్పోయామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కడప జనసేన నాయకులు జి.వి రమణ సుంకర శ్రీనివాసులు తుడిమెల్ల మురళీకృష్ణ చంద్రహాస్,భరత్ వంశీకృష్ణ శ్రీకాంత్ రెడ్డి కోటపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# హెచ్ఎం అన్నారెడ్డి థామస్ రెడ్డి మృతి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** సీనియర్ ఉపాధ్యాయుడిగా, హెడ్మాస్టర్ గా విశేషకాలం పనిచేసి, అశేషమైన విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన అలవలపాడు గ్రామానికి చెందిన, చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీలో నివసిస్తున్న అన్నా రెడ్డి థామస్ రెడ్డి (97 సంవత్సరాల వయసు ) సంపూర్ణ జీవితం జీవించి, సోమవారం మధ్యాహ్నం 1-30 గంటలకు స్వర్గస్తు లయ్యారు.వారిపవిత్రఆత్మకు శాంతి చేకూర్చవలసినదిగా ఆభగ వంతుని ప్రార్థిస్తూ.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియ జేస్తున్నాము. అంత్యక్రియలు రేపు ఉదయము 9 గంటల 30 నిమిషములకు నిర్వహించబడును.

# జెవివి కడపజిల్లా నూతన కమిటీ ఏర్పాటు





**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక కడపజిల్లా కమిటీని ఆదివారం ప్రొద్దుటూరు నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయంలో జరిగిన మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు దేవదత్తం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా షామీర్ భాష , ప్రధాన కార్యదర్శిగా శివరాం, సమత కన్వీనర్ గా రామసుబ్బమ్మ లను ఎన్ను కున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షు లుగా బాలబయన్న, దేవదత్తం, వెంకట సుబ్బయ్య, వెంకటరామరాజు, రవూఫ్ భాష, పి.మహేష్ లను, కార్యదర్శులుగా రాజేష్, నరసింహారెడ్డి, ప్రసన్నకుమార్, డేవిడ్ రాజ్, ఖాసిం వల్లి, కిరణ్ కుమార్ లను, గౌరవ అధ్యక్షులుగా ప్రొ. వెంకటరామిరెడ్డి, డా. రాజావెంగళ్ రెడ్డి, రఘునాథరెడ్డి, గౌరవ సలహాదారులుగా కుమార స్వామిరెడ్డి, రామచంద్రారెడ్డి, గోపీనాథ్ రెడ్డి, గంగాధర్ రెడ్డి లతో పాటు కార్యవర్గ సభ్యులుగా పది మందిని, విద్య, ఆరోగ్యం, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ, యూత్, సాహిత్యం, సాంస్కృతిక సబ్ కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్య, ఆరోగ్యం, పర్యావరణ రంగాల్లో కృషిని పెంచుతామని, సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జిల్లా కార్యవర్గం అంతా కృషి చేస్తామని వివరించారు.

# సీఎం చంద్రబాబును సన్మానించిన శ్రీనివాస రెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సోమవారం టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కలిసి 30 సంవత్సరాల క్రితం 1995 సెప్టెంబర్ 1న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజును గుర్తు చేస్తూ దుష్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు. చంద్రబాబు లాంటి దార్శనిక నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆయన అభివర్ణించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎంపీడీవో



**కలసపాడు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కలసపాడు సచివాలయ పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పై పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెన్షన్ దారుల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్త గా పెన్షన్ దారులకు ఓపికతో పెన్షన్ పంపిణీ చేయాల్సిన బాధ్యత మన పై ఉందని సిబ్బందికి తెలియజేశారు.ఎక్కడ నిర్లక్ష్యం అవకతవకలు జరిగాయని తెలిస్తే వారి పై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సిబ్బందిని తెలిపారు.

# రంగసముద్రం చెరువులో ఆక్రమణలు తొలగింపుకు పనులు ప్రారంభం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడపజిల్లా పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం చెరువులో ఆక్రమణలను తొలగింపు పనులు నీటి సంఘం చైర్మన్ చెరుకూరి వీరచెంద్రాయుడు ఆధ్వర్యంలో ప్రారంభించారు. పోరుమామిళ్ల మండలం లోనిరంగసముద్రం, గురప్పగారిపల్లి, గిరినగర్, కమ్మవారిపల్లి గ్రామాలప్రజలు,రైతు లకు సాగునీటిని అందించేందుకు రంగసముద్రం గ్రామసమీపంలో దాదాపు 135 ఎకరాలు విస్తీర్ణంలో చెరువు నిర్మాణంజరిగింది.రైతులకు ఎంతో ఉపయోగపడుతున్న చెరువును కొందరు రాజకీయాన్ని అడ్డు పెట్టుకుని ఆక్రమించుకున్నారు. ఇటీవల నీటి సంఘం చైర్మన్ గా ఎంపికైన చెరుకూరి వీరచెంద్రాయుడు ఆక్రమణలు తొలగింపుకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి రితీష్ రెడ్డి, ముఖ్యమంత్రి మొదలుకొని తహశీల్దార్ వరకు అర్జీలు పెట్టారు.దీంతో జిల్లాకలెక్టర్ స్పందించి లక్షా యాభై వేలరూపాయలుమంజూరు చేశారు. దీంతో సోమవారం తెలుగు దేశం పార్టీ నేతలుచెరుకూరి చెన్నరాయుడు, కృష్ణంపల్లి కృష్ణారెడ్డి ,సొసైటీ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి,మల్లికార్జునరెడ్డి,రాజా,రామిరెడ్డి లు కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకున్న ధన, కండ,రాజకీయ బలానికి, భూమాయలకు అడ్డేవ్వరొస్తారని



వచ్చినా తట్టుకోగలరా,అనేధైర్యం తో యథేచ్ఛగా ఆక్రమించి భూము లు తయారు చేసి, పంటలు సాగు చేస్తున్న విషయాలను రంగసముద్రం చెరువు ఆయకట్టుచైర్మన్ చెరుకూరి వీరచెంద్రాయుడు జిల్లాకలెక్టర్,ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు, లోకేష్,రెవెన్యూ, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖ అధికారులు మంత్రులకు అనేక పర్యాయాలు అర్జీలు సమర్పించారు. దీంతో కలెక్టర్ ఆక్రమణ ల తొలగిం పుకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో చెరువు చుట్టూ ట్రెంచింగ్ చేసేందుకు పనులు ప్రారంభించారు.

# పేదల పక్షపాతి చంద్రన్న

### పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో - నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** పేదల పక్షపాతి చంద్రబాబు అని కచ్చితంగా ఒకటో తేదీనే, ఆదివారం వస్తే ఒకరోజు ముందే పెన్షన్ అందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందని టిడిపి నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని డివిజన్లో సోమవారం చిన్న చౌ కొంచెం 5 వ డివిజన్లలో పెన్షన్ దారులకు ఇంటి వద్దనే ఆయన పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 27 30 కోట్ల పెన్షన్ల మొత్తాన్ని అవ్వ తాతలకు అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. రూ, 200 పెన్షన్ నుండి రెండు వేలకు, 2000 నుంచి 4 వేలకు ఫంక్షన్లో మంజూరు చేసి అవ్వ, తాతలకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చి, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పాలన కొనసాగుతుందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఇచ్చిన మాట కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు సీఎంగా 30 సంవత్సరాలు అయినందున సంబరాలు

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సారి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రిగా గత ప్రభుత్వంలో కుంటుపడిన అభివృద్ధి, విస్మరించిన సంక్షేమం, గతుకులమయంగా మారిన రోడ్లను తిరిగి గాడిలో పెట్టడమే కాకుండా, గత ప్రభుత్వంలో లాగా 5 సంవత్సరాలకు 1000 రూపాయల పించన్ పెంచడం కాకుండా ఒకే సారి పెంచారని వివరించారు. అమరావతి, పోలవరం నిర్మాణంతో పాటు అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధికి పరిశ్రమల ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రొద్దుటూరు జిల్లా కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని, ఈ విషయమై రాజంపేటకు విచ్చేసే చంద్రబాబు నాయుడు కు, కడపకు విచ్చేసే లోకేష్ కు వినతిపత్రాలు అందజేస్తానని వివరించారు. అదేవిధంగా కడప బెంగళూరు రైల్వే పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కోరతానని వివరించారు. కాగా పులివెందుల లో జడ్పీటీసీ ఎన్నికలను 30 సంవత్సరాల తరువాత టిడిపి నిర్వహించిందని, కేవలం ప్రజాబలం లేకనే పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసి స్థానాలు వైసీపీ కోల్పోయిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాము నాయుడు, టప్పా మహబూబ్ బాష, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# అంగన్ వాడిలో అందని సేవలు

### కార్యకర్త పోస్టునుభర్తీ చేయాలి



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** సంబంధిత ఐసిడిఎస్ అధికారులకు ఎన్నోమార్లు విన్నవించిన కొట్టాల అంగన్ వాడి కేంద్రం లో ఖాళీగా ఉన్న కార్యకర్త పోస్టును భర్తీచేయడంలో జాప్యం జరుగుతుందని కడప పార్లమెంట్ తెలుగు రైతు కార్యనిర్వక కార్యదర్శి ఈదుల జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు మరోమారు ప్రొద్దుటూరు రూరల్ ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ కుమారికి కొట్టాల అంగన్ వాడి కార్యకర్త పోస్టును భర్తీ చేయాలని విన్నవించడం జరిగింది అన్నారు ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేయకపోవడంతో గర్భిణీలు బాలింతలు ఆరేండ్ల లోపు పిల్లలకు పోషకాహారం ఆరోగ్య సంరక్షణ ప్రీస్కూల్ విద్య తదితర సేవలు అందడం లేదన్నారు ఉన్నత విద్య అభ్యసించిన వారిని కార్యకర్తగా ఎంపిక చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు ప్రస్తుతం అంగన్ వాడి కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హెల్పర్ ను పదోన్నతి పై కార్యకర్తగా నియమించడం మానుకోవాలన్నారు ప్రస్తుతం ఉన్న హెల్పర్ కు కార్యకర్తగా విధులు నిర్వహించే కనీస పరిజ్ఞానం లేదన్నారు కొట్టాల అంగన్ వాడి కేంద్రానికి ఉన్నత విద్య అభ్యసించిన కార్యకర్తను నియమించి ఖాళీగా ఉన్న పోస్టునువెంటనే భర్తీ చేయాలని ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి ద్వారా కడప ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కు లెటర్ మూలకంగా తెలపడం జరిగిందన్నారు గ్రామ ప్రజలు తాను కలిసి ఉన్నత విద్యను అభ్యసించిన వారికి నోటిఫికేషన్ ద్వారా కార్యకర్త పోస్టుకు ఎంపిక జరగాలనిఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు వీలైనంత తొందరగా కొట్టాల అంగన్ వాడి కార్యకర్త పోస్టును భర్తీ చేయకపోతే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

# పేదల పక్షాన నిలిచే న్యాయవాది ముడిమెల కొండారెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పేదల పక్షాన నిలిచే న్యాయవాది ముడిమెల కొండారెడ్డి అని మురికూటి సూర్యనారాయణ రెడ్డి సేవా ట్రస్ట్ తరపున మురుకూటి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన సీనియర్ న్యాయవాది ముడిమెల కొండారెడ్డి న్యాయవాద వృత్తిలో 46 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శాలువా, మొమె%శీ%టో లతో ఘనం గా సన్మానించారు. ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ బీదల కొండారెడ్డి గా డబ్బు ఆశించకుండా ఎంతో మంది కక్షిదారులకు న్యాయ సేవ అందించారని కొనియాడారు. కార్యక్రమంలో న్యాయవాది సుబ్బారెడ్డి, సుమంత్, మరియు విశ్రాంత ఉద్యోగి సుధాకర్ రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు త్వరిత గతిన పరిష్కారం చూపాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులు విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలు మూలల నుండి వచ్చిన 113 మంది పిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఫిర్యాదులన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె. ప్రకాష్ బాబు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన రిమ్స్ సీఐ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్** : కడప రిమ్స్ పోలీస్ స్టేషన్ సిఐ గా రామకృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు, ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు, ఇప్పటి వరకు సిఐగా పనిచేసిన సీతారాంరెడ్డిని పులివెందులకు బదిలీ చేశారు, బాధ్యతలు చేపట్టిన అనంతరం సిఐని స్టేషన్ ఎస్సై మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను అభినందించారు, అనంతరం సిఐ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘ ఉంచుతామని తెలిపారు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి న్యాయం చేస్తానని పేర్కొన్నారు,

# నేడు దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** నేడు మైదుకూరు బస్టాండ్ ఆవరణంలో గల వైస్సార్ విగ్రహం వద్ద అయన వర్ధంతి వేడుకలను మాజీ ఎమ్మెల్యే క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎస్. రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలను తీర్చి, సంక్షేమమే రెండు కళ్ళుగా పాలించి, ప్రజల కోసమే, ప్రగతి కోసమే బ్రతికిన నాయకుడు వైస్సార్ అన్నారు.ఎంత మంది నాయకులు వచ్చి వెళ్లినా వైఎస్సార్ లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదన్నారు. ఆ మహనీయుడి గుండె ఆగిన రోజున ఆ వార్త విని కొన్ని వందల మంది ప్రజల గుండెలు ఆగాయని. భౌతికంగా మన మధ్య వైస్సార్ లేకపోయినా ప్రజల గుండెల్లో ఎప్పటికి జీవించే ఉంటారన్నారు.నేడు ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో వైఎస్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పిస్తోన్నారన్నారు. కాబట్టి మైదుకూరు పట్టణం కడప రోడ్డు లోని వైస్సార్ విగ్రహం వద్ద ఉదయం 9గంటలకు అన్ని మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, సర్పంచులు ,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, వార్డు మెంబర్లు ,కౌన్సిలర్లు అనుబంధ విభాగాల అధ్యక్షులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు పరిశీలిస్తే... చక్రాయిపేట



మండలానికి చెందిన చెందిన వెంకటసుబ్బయ్య ఊరు నందు సొంత భూమి ఉందని ఆ భూమిని ఆక్రమించారని తగు విచారణ జరిపించి మా భూమిని మాకు ఇప్పించాలని కోరుతూ అర్జీని సమర్పించారు. కమలాపురం మండలం వికలాంగుల కాలనీకి చెందిన బి పుల్లయ్య కొందరు వ్యక్తులు భూమి ఆక్రమించారని, తగు విచారణ జరిపించి మాకు భూమిని ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అరవై రోజుల విస్తృత ప్రచారం కల్పించాలని గోడప్రతులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న నరేన్ రామాంజనేయరెడ్డి



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం కొత్తపేటలోని గంగమ్మ దేవస్థానాన్ని సోమవారం కమలాపురం వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పి. నరేన్ రామాంజనేయరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆయన గంగమ్మతల్లికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు.

# సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా బండి రామసురా రెడ్డి




**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా తొండూరు మండల టీడీపీ సీనియర్ నాయకుడు బండి రామసురా రెడ్డి సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆధ్వర్యంలో, ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు పని చెయ్యాలి గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని,సాగునీటి సంఘాల ఎన్నికలు, మొన్న జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక గెలవడంతో పులివెందులపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రజల్లో మార్పు ఉంది వై నాట్ పులివెందుల సాధ్యమవుతుంది అని సీఎం చంద్రబాబు అన్నారు .కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు సీఎం చంద్రబాబు అండదండలు మనకు పుష్కలంగా ఉన్నాయి. ఎవరు ఆ ధైర్య పడవద్దు మీకు అండగా నేను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



